# కాసిపేట గ్రామ సమస్యలపై ప్రజా దర్బార్ లో వినతి



**బెల్లంపల్లి, నవంబరు18 (వుదయం ప్రతినిధి)** తాండూర్ మండలం కాసిపేట గ్రామంలోని 5వార్డు విలేజ్ ఎంట్రన్స్లో మురికి కాలువలు (సైడ్ డ్రైనేజి) లేక గ్రామంలో మురికి నీరు రోడ్డుపై పారి పారిశుధ్యం అత్యవ్యస్తంగా ఉందని ఈగలు దోమలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అందువల్ల ఇరువైపులా మురికి కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విన్నవించారు. అలాగే రైల్వే అండర్ పాస్ బిడ్జి నుండి (పల్లె ప్రకృతి వనం) నుండి విధిలైట్లు (స్ట్రీట్ లైట్లు) లేక రాత్రి వేళల్లో బాటసారులు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల రైల్వే అండర్ బ్రిడ్జి కాసిపేట వరకు విధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే వినోద్ వెంకట స్వామికి గ్రామస్తులు సాలిగామ మల్లేష్, సాత నాగరాజు తదితరులు విన్నవించారు.

# గగన్‌పహాడ్ ఉమ్దా నగర్‌లో "మహా అన్నకూట్ మహోత్సవ్

**–హాజరైన వేలాది మంది ఆవు ప్రేమికులు,జంతు ప్రేమికులు**



**హైదరాబాద్, నవంబర్ 18, ()**బీదక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మరియు భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న గౌశాల (ఆవు ఆశ్రయం) సత్యం శివం సుందరం గౌ నివాస్ నగరంలో గగన్‌పహాడ్‌లోని ఉమ్దా నగర్‌లో "మహా అన్నకూట్ మహోత్సవ్" నిర్వహించింది.వేలాది మంది ఆవు ప్రేమికులు/జంతు ప్రేమికులు మరియు భక్తులు రోజంతా ఈ వేడుక పాల్గొన్నారు.అన్నకూట్ పండుగను కొత్త ఆరంభంగా జరుపుకుంటారు. 'అన్నకూట్' యొక్క సాహిత్యపరమైన అర్థం "ఆహార పర్వతం". ఇది దేవునికి ఆహార నైవేద్యాన్ని మరియు దానిని తయారు చేయడంలో ఉన్న ప్రేమ మరియు భక్తిని సూచిస్తుంది. ఎంతో ప్రేమతో, భక్తితో తయారుచేసిన అనేక రకాల ఆహార పదార్థాలను భగవంతుడికి సమర్పించారు.ఏ సందర్భంగా పండిట్ శ్రీ హరిశ్చంద్రజీ కులకర్ణి మహాలక్ష్మీ పంచకుండియ మహాయజ్ఞం నిర్వహించారు,శ్రీ అనిరుద్ధ్ మధురమైన భజనలు ఆలపించారు.గోశాలను 24 సంవత్సరాల క్రితం 84 ఏళ్ల శ్రీ ధరమ్‌రాజ్ రాంఖా స్థాపించారు. నగల వ్యాపారానికి స్వస్తి పలికి , గోవుల సంరక్షణకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఇది 8 ఎకరాల స్థలంలో ఉన్న 6000 కంటే ఎక్కువ ఆవులు, దూడలు మరియు ఎద్దులకు (అన్నీ కబేళాల నుండి రక్షించబడ్డాయి) ఆశ్రయం కల్పిస్తుంది, 80,000 చదరపు అడుగుల %=జజ% షెడ్‌లలో ఈ ఆవులు ఉన్నాయి. దీనికి రెండు గౌశాలలు ఉన్నాయి–గగన్‌పహాడ్‌లో సత్యం శివం సుందరం గౌ నివాస్ మరియు బుర్జుగడ్డ వద్ద సత్యం శివం సుందరం గౌకేంద్ర. ఇక్కడి గోవులకు రాజభోగాలు ఇస్తారు. వాటి పాలను దూడలకు వదిలివేస్తారు . ఆవు పేడను రైతులకు జీవ ఎరువుగా చాల సరసమైన ధరకు అందజేస్తారు.ఇది మొత్తం భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న ఆవు ఆశ్రయం. వీరి సంరక్షణకు 100 మందిని నియమించగా, నెలకు రూ.70 లక్షలు రన్నింగ్, మెయింటెయిన్‌కు వెచ్చిస్తున్నారు. 84 ఏళ్ల ధరమ్ రాజ్ రాంఖా ఒక వ్యక్తి సైన్యం, భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన జంతు గోవును రక్షించే లక్ష్యంతో, కబేళాల నుండి మృత్యువు దవడల నుండి రక్షించడం మరియు రెండు గోశాలలను నడుపుతూ, గత 24 సంవత్సరాలుగా 6000 ఆవులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. సూత్రప్రాయంగా, ధరమ్ రాజ్ రాంకా గత 24 సంవత్సరాలుగా పాదరక్షలు ధరించడం మానేశారు. చలికాలం లో సైతం పాదరక్షలు దహరించకుండా తిరుగుతూ ఉంటాడు, ఆటోలోనే ప్రయాణిస్తున్నాడు.

# గంగా కావేరి సీడ్స్ పై లిమిటెడ్ వారి సూపర్ బోల్ ఫ్లష్ క్షేత్ర స్థాయిలో పదర్శన



**మంచిర్యాల నవంబర్ 18:( వుదయం ప్రతినిధి):** మంచిర్యాల జిల్లాలో చెన్నూరు మండలంలోని మహంకాళివాడ గ్రామంలోని మానూశెట్టి శంకర్ పంట సేను లో గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ఫ్లష్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలింన నిర్వహించారు.ఈ కార్యక్రమంకి కంపెనీ ప్రతినిధి సేల్స్ ఆఫీసర్ ఎస్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో చూట్టూ పక్కల గ్రామాలోని 132 మంది రైతులతో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి జీ కె సూపర్ బోల్ ఫ్లష్ అనే రకం ఏపుగా పెరిగి ఎక్కువ కొమ్మలు కలిగి వుండి,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో రసం పీల్చు పురుగుల నుండి సమర్థ వంతముగా తట్టుకోనే శక్తితో,ప్రతి కూల పరిస్థితిలోను తట్టుకోని మరల మరలా గూడపూత కాయలు వచ్చే లక్షణాలు కల్గివుంటుంది,వర్షా ధారము,నీటీపారుదల క్రింద సాగుకు అనువైనది,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో వుండటం వల్ల ప్రతి తియడం సులువు,ఇలా వుండటం వల్ల రైతులకు ఎక్కువ లాభం అని తెలిపారు.అంతేకాకుండా క్షేత్రశాల ప్రదర్శనకు వచ్చిన రైతులు చాలా బాగుంది మా సీడ్స్ రకం మాకు కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి డీలర్స్ కీర్తన్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మల్యాల గ్రామస్తులతో డిఎఫ్ఓ సమావేశం



జన్నారం,నవంబర్ 18(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని అటవీ గిరిజన మారుమూల గ్రామమైన మల్యాల గ్రామస్తులతో మంచిర్యాల డిఎఫ్ఓ శివ ఆశిస్ సింగ్ సమావేశం నిర్వహించారు.సోమవారం మధ్యాహ్నం ఆయన గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఆ గ్రామస్తులకు పునరావాస కాలనీలో చేసే ఏర్పాట్లు, గ్రామాల తరలింపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎఫ్ఆర్ఓ సుష్మారావు,ఎంపీఓ జలంధర్,ఫీల్డ్ బయాలజిస్ట్ ఎల్లం,హైదరాబాద్ పులుల సంరక్షణ సొసైటీ అధికారి వెంకట్,ఆర్ ఐ భానుచందర్,ఎఫ్ఎస్ఓ హనుమంతరావు,ఎఫ్బిఓ రహీముద్దీన్,టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

గైక్వాడ్ గణేష్



**నిర్మల్ జిల్లా తానూర్ మండలం నవంబర్ 18** వుదయం మండలంలోని ఝరి బి గ్రామానికి చెందిన గైక్వాడ్ గణేష్ పెళ్లి అయన తరవాత భార్య గ్రామం ఏల్వి లో నివాసం ఉంటూ మేస్త్రి పని చేసుకుంటూ జీవితం కొనసాగిస్తూ తన భార్య గైక్వాడ్ జమునబాయి తెలిపిన వివరాల ప్రకారం మద్యం మత్తులో నిన్న రాత్రి 9 గంటల సమయంలో కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి నేను చనిపోతున్నానని చెప్పి తన ఇంట్లోనే ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. భార్య గైక్వాడ్ జమున పిర్యాదు మేరకు తానూర్ ఎస్సై డి.రమేష్ కేసు నమోదు చేయడం జరిగింది.

# కాసిపేట గ్రామ సమస్యలపై ప్రజా దర్బార్ లో వినతి



**బెల్లంపల్లి, నవంబరు18 (వుదయం ప్రతినిధి)** తాండూర్ మండలం కాసిపేట గ్రామంలోని 5వార్డు విలేజ్ ఎంట్రన్స్లో మురికి కాలువలు (సైడ్ డ్రైనేజి) లేక గ్రామంలో మురికి నీరు రోడ్డుపై పారి పారిశుధ్యం అత్యవ్యస్తంగా ఉందని ఈగలు దోమలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అందువల్ల ఇరువైపులా మురికి కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విన్నవించారు. అలాగే రైల్వే అండర్ పాస్ బిడ్జి నుండి (పల్లె ప్రకృతి వనం) నుండి విధిలైట్లు (స్ట్రీట్ లైట్లు) లేక రాత్రి వేళల్లో బాటసారులు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల రైల్వే అండర్ బ్రిడ్జి కాసిపేట వరకు
విధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే వినోద్ వెంకట స్వామికి గ్రామస్తులు సాలిగామ మల్లేష్, సాత నాగరాజు తదితరులు విన్నవించారు.

# పాము కుంట ప్రాథమిక పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు.......



**యాదాద్రి భువనగిరి/రాజపేట, నవంబర్ 18 వుదయం ప్రతినిధి :** రాజాపేట మండలం పాముకుంట ప్రాథమిక పాఠశాల లో బాలల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో పాఠశాలకు వచ్చారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో ఏ ఏ పిసి ఛైర్మెన్ పులమ్మ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి , ఉపాధ్యాయులు ధన లక్ష్మి, బాలరాజు , తల్లిదండ్రులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో హరే రామ నామ జపం



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 18 వుదయం ప్రతినిధి : రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. ప్రసాద దాతలు యాదగిరిగుట్టకు చెందిన కొన్నె రమేష్ లీల దంపతులు, అల్లి శశిరేఖ కుటుంబ సభ్యులు ప్రసాదం అందజేశారు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాళ్ల శేఖర్, బిర్రు శ్రీనివాసులు తదితరులున్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీకదీపాలతో పూజలు



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 18 వుదయం ప్రతినిధి : రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అదే సమీపంలోని ఆలయ సమీపంలోని అశ్వత్థా, మారేడు, తులసి,ఉసిరి చెట్ల కింద దీపాలు వెలిగించారు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన నీటి కొలనులో దీపాలు వెలిగించారు . ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్య లక్ష్మి, బోగ లత, అమృత, ఉప్పల స్వప్న, కృష్ణ లీల, బిర్రు భావన. తదితరులున్నారు. అనంతరం మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# అశోక్ కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ యువనాయకులు కోడి సృజన్



**జన్నారం, నవంబర్ 18(వుదయం విలేకరి)** జన్నారం మండలంలోని టీజీపల్లి గ్రామానికి చెందిన మాధంశెట్టి అశోక్ ఇటీవలే గుండె పోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కోడి సృజన్ సోమవారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.కాగా శనివారం రోజున అశోక్ పెద్దకర్మ ను కుటుంబ సభ్యులు నిర్వహించనుండడంతో 50 కేజీల బియ్యాన్ని బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కోడి సృజన్ కుటుంబ సభ్యులకు అందజేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు.అనంతరం సృజన్ మాట్లాడుతూ నిత్యం అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించే అశోక్ అర్ధాంతరంగా మృతి చెందడం చాలా బాధాకరమని భవిష్యత్తులో వారి కుటుంబానికి అందరూ అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు పంచేర్పుల మహేష్,కొట్టే హరికృష్ణ, పెట్టెం మధుకర్ తదితరులు పాల్గొన్నారు

# భూములకు వ్యవసాయ బోర్లు మరియు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని.

**–టిఏజిఎస్ .జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్**



**నవంబర్:18/11/2024 వుదయం భద్రాచలం నియోజకవర్గం ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కి చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామం సంబంధించిన 180 కుటుంబాలు సుమారు 500 ఎకరాల సాగులో ఉన్నాయని ఆదివాసీ పోడు రైతులు మాకు పట్టాలు అయితే వచ్చాయి గాని సరైన పంటలు వేసుకోవడానికి సాగు నీరు అందించడానికి అవకాశం లేదని ఆ భూములకు వ్యవసాయ బోర్లు మరియు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని. ఐటీడీఏ పీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని. ఆకాశం మీద ఆధారపడి పత్తి. మిర్చి వేస్తున్నాం అని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ డిమాండ్ చేశారు, అదేవిధంగా త్రీఫేస్ కరెంట్ సౌకర్యం. వ్యవసాయ బోర్లు పర్మిషన్ మీ గ్రామపంచాయతీలో గ్రామసభ జరిపి మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఐటీడీఏ పీవో రాహుల్ హామీ ఇచ్చారు, అదేవిధంగా కారం మాట్లాడుతూ చర్ల మండలం విజయ్ కాలనీ సంబంధించిన ఆదివాసి రైతులు రెవెన్యూ పట్టాలు 23 మందికి ఉన్నాయి కానీ సొంతంగా వ్యవసాయ బోర్లు మరియు త్రీఫేస్ విద్యుత్ లైన్ కు డిడి కట్టి ఎంత స్తోమత లేని కారణంగా తమరి మాకు మా భూములకు పంట బోర్లు త్రి ఫేస్ కరెంటు పిచ్చి మమ్మల్ని ఆదుకోగలరని ఆ ఆదివాసి మహిళా రైతులు పివో కోరారు, సానుకూలంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టీఏజీఎస్ భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, చర్ల మండలం ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, ఆదివాసి రైతులు శ్యామల కాంతయ్య, పర్శిక రామ్ కిరణ్, గట్టుపల్లి సురేష్, సోడి నాగమణి ,సోయం రవి, కారం మహేష్, తెల్లం నాగేశ్వరావు, తుర్రం సమ్మక్క ఇంకా తదితరులు పాల్గొన్నారు

# ఆలేరులో జిన్నింగ్ మిల్లుల కాంటాలను చెక్ చేసిన జిల్లా అధికారి....

**–లోపాలు లేవని కలెక్టర్ కు నివేదిక సమర్పించిన కందగట్ల వెంకటేశ్వర్లు........**

**యాదగిరిగుట్ట, నవంబర్ 18** ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని జిన్నింగ్ మిల్లులలోని కాంటాలను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా తూనికలు కొలతలు అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆలేరు పట్టణంలోని మల్లికార్జున కాటన్ ఇండస్ట్రీ, షరాజీపేట పరిధిలోని శ్రీనిధి కాటన్ ఇండస్ట్రీ లకు చెందిన వే బ్రిడ్జ్ కాంటాను క్రాస్ చెక్ చేశారు. రైతుల సమక్షంలో కాంటాలను చెక్ చేసి వివరించారు. కాంటాలలో ఎలాంటి లోపం లేదని వివరిస్తూ జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు జిల్లా తూనికల కొలతల అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు చెప్పారు.



వినియోగదారులను రైతులను మోసం చేసే విధంగా ఎవరు ప్రవర్తించినా చట్టబరమైన చర్యలు ఉంటాయని, ప్రభుత్వం గుర్తించిన కాంటాను, బాట్లను మాత్రమే వినియోగించాలని ఆయన చెప్పారు.

# ఆయిల్ ఫామ్ సేంద్రియ వ్యవసాయంపైన అవగాహన కార్యక్రమం



చెన్నూరు నవంబర్ 18వుదయం : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొమ్మెర, అస్నాద్ గ్రామాలలో చెన్నూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరి పత్తి పంటలలో నాణ్యత ప్రమాణాల పైన అవగాహన కల్పించడం జరిగింది అలాగే వరి కోత కోసే సమయంలో ఆర్వెస్టర్ యొక్క ఆర్పియం 18 గా ఉంచాలని చెప్పడం జరిగింది వరి కోతల అనంతరం మిగిలిన వంట వ్యర్థాలను కాల్చకూడదని చెప్పడం జరిగింది ఇలా కాల్చడం వల్ల వాతావరణం దెబ్బతింటుందని అలాగే భూసారం దెబ్బతింటుందని పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తాయని చెప్పడం జరిగింది పీఎం కిసాన్ ఈ కేవైసి పైన అవగాహన కల్పించడం జరిగింది సన్న వడ్లకు 500 బోనస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది ఆయిల్ ఫామ్ సాగు పైన సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి .ప్రసాద్ వ్యవసాయ విస్తరణ అధికారులు రాజశేఖర్ ,సాగర్ ఆయా గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు

# నర్సంపేట అయ్యప్ప స్వామి ఆలయంలో 5వ రోజు అన్నదాన కార్యక్రమం.

**–నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 17.**



నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానం లో భాగంగా ఐదవ రోజు అన్న దాతలుగా చకిలం కృష్ణమూర్తి –శారద, బాదం విజయ్ కుమార్ –వనిత దంపతులు పాల్గొన్నారు. ఆలయం అర్చకులు దేవేష్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించి అధ్యక్షులు సైఫా సురేష్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు దాతలు అందుకొని స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించి స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించినారు. అయ్యప్పలు అన్నదాత సుఖీభవ అని దాతలను దీవించినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు మల్యాల రాజు తో పాటు ఆలయ గురుస్వాములు, అర్చకులు, దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు మాలదార స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.